ప్రజాశక్తి

Vol. 2, no. 104

(Apr. 19, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 104

(Apr. 19, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 19–4–47 శనివారం [సంచిక 104

కాసరనేని వెంకటకృష్ణయ్యగారి అరెస్టు

కోరూరు, ఏప్రిల్ 18

18 వ తేదీరాత్రి 2 గంటలవేళ అవనిగడ్డ సబ్‌ఇన్స్పెక్టరు రిజర్వుపోలీసులతో ఆయుధపంపన్ని నిద్రలోవున్న కాసరనేని వెంకటకృష్ణయ్యగారిని అరెస్టు చేసి కోడూరు తీసుకువెళ్ళారు. పోలీసుల హడావుడితో నిద్రాభంగం కలిగిన పౌరులు 60 మంది స్త్రీ పురుషులు పోలీసు చర్యలను నిరసిస్తూ ఆయుదినాదాలు చేస్తూ రెండు పర్లాంగులదూరం వెంకటకృష్ణయ్యగారినను సరించివెళ్లారు.

అగ్రరాజ్యాలమధ్య చీలిక కూడదు

వాలెస్‌కు పార్లమెంటుసభ్యులజాబు

లండన్, ఏప్రిల్ 17

హెన్రీ వాలెస్ బ్రిటన్‌లో పందారం ముగించి స్వీడన్ బయలుదేరాడు. వెళ్ళేముందు 111 మంది పార్లమెంటు సభ్యులు అతనికొక జాబు యిచ్చారు. బ్రిటన్-అమెరికాల మధ్య, ఆ రెండు దేశాలకూ, సోవియట్‌కూ మధ్య కలతలు పెంచే విధానాలు ప్రపంచ శాంతికి భంగమంటూ, మీరు వాలెస్ కృషిని బలపరచాడు. యూఎన్‌ఓ సంస్థను విసర్జించడం అరిష్టదాయకమన్నారు.

గాజుల్లంక కాల్పులపై

నిష్పాక్షిక విచారణసంఘాన్ని వేసి అక్కడవున్న రిజర్వుపోలీస్‌ను తీసివేయాలి

శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ ఎం.ఎల్.ఏ. గారి ప్రకటన

బెజవాడ, ఏప్రియల్ 18

కౌలుదారుల రక్షణచట్టం బిల్లురూపంలో ప్రకటించబడుతుండగానే చల్లపల్లి యెస్టేటులో కలకలం పుట్టింది. గాజుల్లంక రైతులు చల్లపల్లి రాజాగారు సాలీనా కౌలు యిస్తుండేవారు. ఇన్ని లంకలూ రాజాగారు సాలీనా కౌలుకు యిస్తుంటారు. రైతులను భూమిలో నుండి తొలగించకపోతే కౌలుదారుల చట్టంవల్ల భూమి రైతులదై పోతుందేమోనని రాజాగారికి భయం పుట్టింది. రైతులను తొలగించవలెనని కొల్లూరులో రాజాగారి మనుష్యులు కొంతమంది చేరడం గుంటూరు జిల్లా కలెక్టరు వారిని అరెస్టుచేసి తరువాత వదలివేయడం మొదలగు విషయాలు పత్రికా పాఠకులకు తెలిసేవుంటుంది.

ఏదవ క్రి. ప్రొ. కోడు 145 సెక్షను క్రింద రైతులను, జమీందారును గూడా భూమి లోకి పోకూడదని పోలీసు కాపలావేసి, జిల్లా అధికారులు రి సీ వ రు ను నియమించి ఆ భూమిని రెండు భాగాలుగా విభజించినారు. ఒక భాగం, ఆర్. డి. ఓ నిర్ణయించిన ప్రకారం రు 3000 లకు జమీందారుకు స్వాధీనం చేయబడిందని. రెండవభాగమునకూ రు. 15,000 లకు నిర్ణయించి రైతులకు ఈయ బోగా వారాధర పెట్టలేనందున రు. 1250 లకు జమీందారుకే ఈయబడినదట. మొత్తం గాజుల్లంక పొలమంతా యిప్పుడు జమీందారు స్వాధీనంలో వున్నది. అక్కడ పంట ఏమీ లేదు. రెల్లుగడ్డి మాత్రం వుంది. ఎందుకు రిజర్వు పోలీసు కాపలావుంది? రెల్లుగడ్డి రక్షణకోసమేనా?

"10-4-47 రాత్రి ఈ రిజర్వుపోలీసువారు గాజుల్లంక రైతులపైన తుపాకులు కాల్చిన సంగతి విని నేను 14-4-47 వ కొందరు మిత్రులతో కలిసి చూడడానికి వెళ్ళాను. అక్కడ తెలిసిన సంగతులివి. రైతులిలా చెబుతున్నారు.

"మా రైతులు కొంతమందిన్నీ, కొల్లూరులో ఒకరున్నూ కలిసి పక్కనున్న గవర్నమెంటు లంక కౌలుకు తీసుకొన్నాము. అందులోని, రెల్లు కోసికొని ఎండబెట్టుకొని మోపులు పెట్టుకొన్నాము.

"10.4-47 రాత్రి పదకొండు గంటలకు అందులో రెల్లుగడ్డినే మేము పెరవలిపాలెం రైతులకు అమ్మినాము. వాళ్ళు బళ్ళుకట్టుకొని తీసికొనిపోతున్నారు. అప్పుడే చల్లపల్లిరాజాగారి మనుష్యులు ఈ రెల్లుగడ్డి రాజాగారి స్వాధీనంలోవున్న పొలంలోనుండి దొంగతనంగా మేము తోలిపెడుతున్నట్లు రిజర్వు వారితో చెప్పి తీసికొనివచ్చారు. వారు బండ్లకు అడ్డతగిలితే మేము మాదని చెప్పినాము. వినక పోలీసులు బందోబస్తుచేసి తుపాకులు కాల్చారు. ఊళ్ళోనుండి మగవాళ్ళు, ఆడవాళ్ళు అంతా భయపడి ఊరిబయటి ఏటి యిసుకలమీదికి వచ్చేసరికి పోలీసులు తుపాకులు కాలుస్తూ శ్రీకాకుళంవైపుకు వెళ్ళిపోయినారు. తరువాత తుపాకులతో చచ్చిపోయినవాళ్ళనూ, పడిపోయినవాళ్ళనూ వెదుక్కుంటే రెల్లులో రెండు శవాలు – ఒక స్త్రీ ఒక పురుషుడు – చచ్చిపోయి కనపించారు. మిక్కిన అరుగురకూ గాయాలు తగిలినవి. వారిని వెంటనే కొల్లూరు ఆస్పత్రికి పంపినాము. కొల్లూరు ఆస్పత్రిలోనే యిరువురు చచ్చిపోయినారు. తక్కినవారు నలుగురూ యిప్పుడు గుంటూరు ఆస్పత్రిలో ఉన్నారు" అని చెప్పినారు.

గాజుల్లంకకు ఉత్తరాన గవర్నమెంటు హద్దులలో రైతులు పెట్టుకొన్న రెల్లు వాములను క్యాంపుచేసి నేను స్వయంగా చూచాను. అక్కడ వున్న డిప్యూటీ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీసునుకూడా ఆ రెల్లు వాములను చూచిరమ్మని చెప్పినాను.

ఈ సందర్భంలో చనిపోయిన స్త్రీ పోలీసు కానిస్టేబులును గట్టిగా పట్టుకొనినందున తుపాకి కాల్పుకుగురియైనదని రిజర్వుపోలీసు

(మిగతా రెండవ పేజీలో)

సోమనాథ్ లాహిరి విడుదల

కలకత్తా, ఏప్రిల్ 17

ఇవ్వాళ ఉదయం కలకత్తా ట్రాంవే వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఉపాధ్యక్షుడు సోమనాథ్ లాహిరి, గోపాలాచార్య, బెంగాలు రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి అబ్దుల్ మోమిన్‌గార్లను విడుదలచేశారు.

ఈ నలుగురినాయకులను కలకత్తా ట్రాంవే కార్మికుల సమ్మె సందర్భంలో అరెస్టు చేశారు. అరెస్టుచేయబడ్డ వారిని విడుదల చేయడం, వారంట్లను రద్దుచేయడం సమ్మె పరిష్కారంలో ఒక ముఖ్యమైన అంశం.

ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో సమ్మె

సహారనపూర్, ఏప్రిల్ 17

నిన్న ఇక్కడ వున్న ఆర్డినెన్సు క్లాత్ ఫ్యాక్టరీలో 4000 కార్మికులు పని మానివేసి సమ్మె ప్రారంభించారు.

లార్డు లారెన్సు రాజీనామా

కొత్త ఇండియా మంత్రి లార్డు లిస్టోవల్

లండన్, ఏప్రిల్ 17

ఇండియామంత్రి లార్డు పెథిక్ లారెన్సు తన పదవికి రాజీనామా విచ్చాడు. ఆ స్థానానికి లార్డు లిస్టోవల్ నియమించబడినాడు. ఇందు మూలంగా బ్రిటిష్ మంత్రివర్గంలో కొన్నిమార్పులు వచ్చినవి.

లార్డు లిస్టోవల్ (లేబర్) పూర్వం వచ్చి కన్సర్వేటివ్ అమెరీ ఇండియామంత్రిగా వున్నప్పుడు ఇండియా, సహాయమంత్రిగా ఉండేవాడు. తర్వాత పోస్టుమాస్టర్ జనరల్‌గ ఉన్నాడు.

బ్రిటిష్‌మంత్రివర్గంలో వచ్చినమార్పులివి: ఆర్థర్‌గ్రీన్‌వుడ్ ఏశాఖాలేని మంత్రిగా ఉంటాడు; లార్డు ఇస్మాయ్ లార్డు ప్రీవీసీల్ అయ్యాడు; విల్ఫ్రెడ్ పాలింగ్ పోస్టుమాస్టర్ జనరల్; లార్డు పాకన్‌హామ్ లాంకస్టర్ ఛాన్సలర్ అయ్యాడు.

లారెన్సు అట్లీకి ఒక లేఖ వ్రాస్తూ ఇలా అన్నాడు: "కొన్ని నెలలముందే నన్ను విశ్రాంతి తీసుకోనివ్వమని అడిగాను. కొన్నాళ్ళుండమన్నారు. ఇప్పుడు నాపదవికి బాధ్యత ఎక్కువయింది. ముఖ్యంగా అధికారం మార్పునుగూర్చి చట్టాలు చేయవలసి ఉన్నది. ఇందుకు ముందే ఒక యువకుడు నా పదవిలో చేరడం ముఖ్యం. అందువల్ల నన్ను త్వరగా విశ్రాంతి తీసుకోనివ్వండి."

అట్లీ పైలాబుకు సమాధానమిస్తూ లారెన్సు ఇంతవరకు చేసినపనికి అభినందించి త్వరలో ఏర్పాట్లు చేస్తానన్నారు. లారెన్సు ఏప్రిల్ 2వ తేదీన పైలాబు వ్రాశాడు. ఇప్పుడు దానికి నామూమూలకంగాఈమార్పులన్నీ జరిగాయి.

లారెన్సు స్థానే లార్డు లిస్టోవల్ రావడం వల్ల విధానంలో పెద్ద మార్పుండదు. ఈ లిస్టోవల్ అమెరీక్రింద పనిచేసిన మనిషి. కనుక కొంత అనుమానానికే అవకాశముంది.

అనధికార విచారణ జరుపుతావని అసెంబ్లీలో ప్రభుత్వహామీ

కామ్రేడ్ వెంకటేశ్వర్లు నిరసన తీర్మానం

మద్రాస్, ఏప్రిల్ 17

మద్రాస్ శాసనసభ యివ్వాళ స్పీకరు శ్రీ శివషణ్ముఖంపిళ్ళెగారి అధ్యక్షతను సమావేశమైనది.

ప్రశ్నోత్తరాల అనంతరం కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చల్లపల్లి ఎస్టేటులో ఏప్రిల్ 10 వ తేదీన జరిగిన పోలీసుల కాల్పులను గురించి చర్చనిమిత్తం ఒక నిరసనతీర్మాన ప్రతిపాదనకు అనుమతి కోరారు.

నిరసన తీర్మానం యొక్క పూర్తి పాఠం ఇది: "చల్లపల్లి ఎస్టేటులో గాజులంక గ్రామంలో 1947 ఏప్రియల్ 10 వ తేదీ 11 గంటలకు పోలీసులు కాల్పులు సాగించినందులకు ఫలితంగా ఒకస్త్రీతోసహా నలుగురు మరణించారు. మరి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రైతులు తమ సేరీ భూములలోనుండి రెల్లుగడ్డిని ఒకబండిలో తీసుకొని వెళ్ళుతున్న సందర్భంలో జమీందారీ గుండాలు అడ్డుపెట్టగా సహాయంగా రిజర్వుపోలీసులు వచ్చి లాయినెట్లతో పొడచి తరువాత తమ యిష్టం వచ్చినట్లు కాల్చారు.

"జమీందారు ఆ భూములనుండి రైతులను వెళ్ళగొట్టి, దానిని స్వంత కమతముగా మార్చుటకు ప్రయత్నించు చుండగా, అన్యాయము జరగకుండా ప్రభుత్వం రైతులకు సహాయం చేయడానికిబదులు జమీందారు అవలంబిస్తున్న విధానాన్ని అమలుజరపడానికి పోలీసులను పంపడంలో ప్రభుత్వం ఒక విధంగా జమీందారుకు తోడ్పడినట్లే అవుతుంది.

"ఈ సందర్భంలో ప్రభుత్వ నిర్లక్ష్యము వలనను, జమీందారుకు పరోక్షంగా సహాయం చేయడంవలనను ఎస్టేటు అంతా దాయుధ పోలీసుల క్యాంపుగా మారింది" అని ప్రతిపాదనలో ఉంది.

డాక్టరు సుబ్బరాయన్ (సభా నాయకుడు) జవాబుచెపుతూ ఇలా అన్నాడు:

"యీ కాల్పుల సందర్భంలో నాకూ, రెవిన్యూ మంత్రికి అనేక టెలిగ్రాములు వచ్చాయి. ఈ సందర్భంలో ప్రభుత్వం అనధికారరీత్యా త్వరలో విచారణ జరపదలచింది. ఈ విషయంలో ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షునితో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తూ, ఆయనను అక్కడకు వెళ్ళి విచారణ చేయవలసిందిగా కోరాము. కాబట్టి ఈ విషయంలో శ్రీ వెంకటేశ్వర్లుగారు ఒత్తిడిచేస్తే, ప్రభుత్వం విచారణ చేయడానికి, చిక్కులు ఏర్పడుతాయి.

శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యీ సంఘటన జరిగి యిప్పటికే వారంరోజులయింది. యీపాటికే, ప్రభుత్వం సమాచారం సేకరించవలసి ఉంది. అక్కడనుండి వెంటనే పోలీసులను వచ్చించు చేస్తూ విచారణ మొదలుపెట్టగలమని ప్రభుత్వం హామీ పడే పక్షంలో ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవడానికి తనకేమీ అభ్యంతరం ఉండదన్నారు.

డాక్టరు సుబ్బరాయన్: నేను అలా హామీపడలేను. ఆ సంఘటన విషయమై విచారణమాత్రం జరిపించగలనని చెప్పగలను.

అంతట స్పీకరు సభా నాయకుని సమాధానాన్నిబట్టి తన నిరసన ప్రతిపాదనను ఉపసంహరించుకోవలసిందిగా శ్రీ వెంకటేశ్వర్లుగారిని కోరగా ఆయన ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నారు.

నేరస్తజాతుల రద్దుబిల్లు

నేరస్తు జాతులచట్టం మద్రాసు రాష్ట్రానికి వర్తించకుండా చేయడానికి తీసుకొచ్చిన బిల్లు యివ్వాళ అసెంబ్లీలో ఆమోదించారు. అయ్యదేవర కాళేశ్వరావు, పి. వెంకటేశ్వర్లు, బి. యస్. మూర్తి మొదలైన సభ్యులు బిల్లును బలపరచుతూ మాట్లాడారు.

"అల్లూరి సీతారామరాజు" పుస్తకనిషేధం

ప్రశ్నోత్తరాల సమయంలో "అల్లూరి సీతారామరాజు లేక మన్యంలో తిరుగుబాటు" అనుపుస్తకంపైనిషేధంతీసివేయమని కోరగా యీ విషయమై ప్రభుత్వానికివ్రాస్తే ఆలోచించబడుతుందని డాక్టరు సుబ్బరాయన్ సమాధానం చెప్పారు

లాయర్లపై ఆంక్షను రద్దుచేస్తూ బిల్లు

1942 ఉద్యమములో పాల్గొన్న న్యాయవాదులపై వున్న ఆంక్షలను రద్దుచేస్తూ నేడు మద్రాస్ అసెంబ్లీలో డాక్టర్ సుబ్బరాయన్ బిల్లుతీసికొరాగా ఆమోదించబడినది.

కంట్రోలు త్వరలో పోతుంది

సర్దార్ పటేల్ ప్రసంగం

బార్డోలీ, ఏప్రిల్ 17

సర్దార్ వల్లభాయిపటేల్ స్వరాజ్యఆశ్రమ ఆవరణలో ఒకపెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"నేటి పరిస్థితిని చూచి గాభరాపడటంలో అర్థంలేదు. దేశంలో కొన్నిపదార్థాలకు కరువు వేర్పడింది. కాని ఈకొరత ప్రతి దేశంలోనూ ఉంది. ఆహార వంపకంలో పొరపాట్లు లోపాలు ఉన్నవి కాని అందులో ధాలభాగం గత ప్రభుత్వంనుండి వచ్చాయి. నేడు ప్రజా ప్రతినిధుల ప్రభుత్వాలు తరుగు ప్రాంతాలకు పంపేందుకని కొంతపంటను ఇవ్వమని అడుగుతున్నవి. పల్లెలకన్నా పట్టణాలవారికి ఎక్కువ పదార్థాలు దొరుకుతున్నవి. పల్లెలకన్నా పట్టణాలవారికి ఎక్కువ పదార్థాలు దొరుకుతున్నమాట కొంతవరకు నిజం. ఎందుకంటే ఈఏర్పాట్లన్నీ విదేశీ ప్రభుత్వం క్రింద తయారయినవారే చేశారు.

కంట్రోలు తొలగింపు

"కంట్రోలు తీసివేయాలనే మంత్రులు చూస్తున్నారు. ఈ మంత్రులు లంచగొండులు కారు. బియ్యం, గోధుమ, జొన్నలమీద తప్ప మిగతావాటిపై కంట్రోలు తీసివేస్తాము. కాని జాగ్రత్తగాకుండా, తొందరపడి కంట్రోల్ తీసివేస్తే చాల ఇబ్బందులు ఏర్పడుతాయి. ఒకటి రెండేళ్ళలో ఈ కొరతలన్నీ తీరిపోతాయి. అంతవరకు కాస్త ఓపికపట్టాలి. తమకు కాగా మిగిలిన ధాన్యాన్ని ఇవ్వకపోవడం సరికాదు. రైతులు అధికంగా పండించాలి. వ్యాపార పంటలు తగ్గించి ఆహారం ఎక్కువ పండించాలి.

సర్దార్ శ్రీరంగనీతులు

"భూస్వాములు కూలీలు పరస్పరం మోసగించుకోరాదు, ఏ మనిషినిగాని బానిసగా ఉంచుకోలేమని భూస్వాము గుర్తించాలి. స్వతంత్రం ఒక వర్గానికి మాత్రమే కాదని అర్థం చేసుకోవాలి. వీరు కూలీలను మానవులుగ చూడాలి. అలాగే కూలీలుకూడ పని దొంగలు కారాదు. బ్రిటన్ పోయినా వీరిద్దరూ తగాదాపడుతుంటే దేశం స్వతంత్రం కాదు.

"కాడా జిల్లాలో చూడండి. వీరిద్దరూ కొట్టుకుంటుంటే మధ్యలో పోలీసులు కల్పించుకుంటారు. అప్పుడు రైతు-కూలీలు ఇరువురికీ నష్టమే"నని పోలీసుల తోక్యాన్ని సమర్థించజూచాడు. అసలు తిండికి చాలక నానా బాధ పడుతున్న వ్యవసాయకూలీలు సరైన జీతం కావాలంటే వాటినీ భూస్వాములను ఒకే త్రాటకట్టి మీరిద్దరూ తగాయిదా పడకండని ఉపన్యసించాలని వలికితే లాభం లేదని, నిజంగా శాంతి కోరేవారు వారి జీతాన్ని చక్కబరచాలని సర్దార్ గ్రహించక పోవడం విచిత్రం.

తర్వాత రైతులకు చాల అవకాశాలు, కలిగిస్తామనీ ప్రాజెక్టులు కట్టిస్తామనీ అన్నారు. ఒక వేపు కార్మిక, కర్షక ఉద్యమాలను విచ్ఛిన్నం చేయడానికి తుపాకులను, సన్నీలను బాహాటంగా ఉపయోగిస్తూ మరియొకవేపు త్వరలో కార్మిక కర్షక రాజ్యం ఏర్పడాలని పటేల్, మాటలతో ప్రజలను మభ్యపెట్ట జూచారు. ఆ కాలం పోయిందని ఆయన ఇప్పటికీ గమనించలేదు.

మద్రాస్ లేబర్ యూనియన్‌పై దాడి

మద్రాస్, ఏప్రిల్ 17

నిన్న సాయంత్రం మద్రాసు లేబర్ యూనియన్ కార్యాలయంపై పోలీసులు దాడి చేశారు. కార్మిక నాయకుల అరెస్టునుగురించి వివరాలు తెలియజేసే 2000 కరపత్రాలను స్వాధీనపరచుకొన్నారు. లేబర్ యూనియన్ ప్రెస్ మేనేజరు కామ్రేడ్ గణేశన్‌ను పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళి కొన్ని ప్రశ్నలు వేసి వదలిపెట్టారు.

కాశ్మీరులో కుట్రకేసుల బనాయింపు

శ్రీనగర్, ఏప్రియల్ 17

కాశ్మీరు నిరంకుశ ప్రభుత్వం దేశభక్తులపై దొంగకేసులు బనాయించి సాధించడానికి పూనుకొంది. 'క్విట్‌కాశ్మీర్' ఉద్యమానికి వ్యతిరేకులుగా ఉన్న కొంతమంది ప్రభుత్వ ఉన్నతోద్యోగులు, పత్రికా రచయితలు, రాజకీయనాయకులు మొదలైనవారిపైన మొత్తం ముప్పది మందిని హత్య చేయడానికి కుట్ర చేశారని ఆరోపిస్తున్నారు.

'హందార్డ్' పత్రికా సంపాదకుడు ప్రేమనాథ్ బజాజ్‌ను హత్యచేయడానికి ప్రయత్నించారని, జాతీయ మహాసభవారిపై నేరమారోపించబడింది.

ఈ సందర్భంలోనే జాతీయసభకుచెందిన 5 గురు వర్కర్లను అరస్టుచేశారు.

గాజుల్లంక హత్యలకు అసమ్మతి తెలుపండి

ఏప్రిల్ 20 న సభలు, ప్రదర్శనలు జరపండి

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ప్రకటన

బెజవాడ, ఏప్రియల్ 17

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుసమితీ క్రింది ప్రకటన చేస్తోంది.

కృష్ణాజిల్లా గల్లపల్లి ఎస్టేటు గాజులలంక గ్రామంలో 10 వ తేదీరాత్రి రిజర్వుపోలీసులు అమాయకరైతులపై తుపాకులు కాల్చిన ఫలితంగా ఒక స్త్రీ ముగ్గురు పురుషులు మరణించారు. మరి పలుగురు క్షతగాత్రులై ఆసుపత్రిలో పడివున్నారు.

పోలీసులు, జమీందారుగూండాలు గ్రామాలలో [illegible]

మొత్తం ఎస్టేటు గ్రామాలలో సుమారు 150 మందిని అరెస్టుచేసి జైళ్ళలో వుంచారు. మరికొందరు జామీనులపై విడుదల చేయబడ్డారు. 20 మందిని డిటెన్యూలుగా తీసుకుపోయారు.

అధికారుల అండతో, పోలీసు బందోబస్తుతో చల్లపల్లి జమీందారు ఎస్టేటు రైతులపై యీ హింసాకాండ సాగిస్తున్నారు.

దివి తాలూకా రైతాంగంపై జరిగే ఈ పోలీసు అమాయిత్యాలను, అమానుషహాదు [illegible]

[illegible]

బస్సుయజమాన్లకు పట్టాభిగారి వకాల్తా

బెజవాడ, ఏప్రిల్ 14

అస్వయిజర్లప్రభుత్వం మోటారు ట్రాన్సుపోర్టును జాతీయపరంచెయ్య ప్రయత్నించినపుడు పట్టాభిగారిలాంటి కాంగ్రెస్ నాయకులే అడ్డుతగిలారు. చివ్వుట యీ ట్రాన్స్పోర్టును కొంతవరకు కేంద్రీకరించిన ఫ్లీట్ సిస్టంను విడిచిపెట్టి 3 బస్సుల వరకు నడుపుకొవచ్చు నని కాంగ్రెస్ మంత్రులు అర్డర్లుజారీచేశారు. ఇది రాజకీయ బాధితుల సహాయార్థం అన్నారు. కాని పెట్టుబడిదార్లకేలాభించింది.

ఈ అర్డరుఅంతా 3 బస్సులు, కలిగియున్నవారైతేనే, ఫ్లీట్సిస్టంకి వ్యతిరేకంపెట్టు విడిపోవడానికి అవకాశాలున్నాయి కాని అన్నికంపెనీలలోనూ 3 బస్సులు మొదలు ఒక బస్వరకూగల యజమానులు వాటాదారులైయున్నారు. అందువల్ల విడిపోవడానికి చిక్కుయేర్పడింది. ఈ విషయమై బందరు ఆంధ్రకంపెనీ మేనేజింగ్ డైరెక్టరు రామారావు వగైరాలు, పట్టాభిగారివద్ద మొరపెట్టుకున్నారు. [illegible]

రాష్ట్రమంతటా జాతీయ వారోత్సవాలు

గాజుల్లంక కాల్పులు నిరసిస్తూ తీర్మానాలు

మైలవరం, ఏప్రిల్ 15

మైలవరంఫిర్కాలో పొందుగల, అనంతవరం, కంద్రిక, కోదూరు గ్రామాల్లో కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన జాతీయవార సందర్భములో బహిరంగసభలు జరిగాయి. ప్రజారక్షణ చట్టమును వెంటనే రద్దుచేయవలయుననియూ రాజకీయఖైదీల కోర్కెలు వెంటనే నెరవేర్చవలసినదిగానూ, ఎట్టినష్టపరిహారము లేకుండా జమీందారీ విధానాన్ని వెంటనే రద్దుచేయవలయుననియూ చేసిన బహిరంగసభల తీర్మానాలు ప్రభుత్వానికి పంపడము జరిగింది. కోదూరుసభలో గాజుల్లంక [illegible]

పోలీసు చర్యను అనధికార కమిటీద్వార విచారించి వెంటనే శిక్షించా లనియు [illegible] ఏంచండెను.

ఇల్లూరు

అనంతపురంజిల్లా ఇల్లూరు గ్రామములో రైతుసంఘ యాజమాన్యమున జాతీయవారం జరుపబడెను. యమ్. చింతల [illegible] జాతీయవార ప్రాముఖ్యతనుగూర్చి [illegible] చిరి.

రాజకీయ ఖైదీలందరి విడుదల చేయవలయునని, రైతు - కార్మిక పోరాటాల [illegible]

ఉప్పుగుండూరు

[illegible]

రాజుపాలెం

[illegible]

రాజమండ్రి

[illegible]

వేగుంపాడు

[illegible]

కొమరవోలు

[illegible]

ఊటుకూరు

[illegible]

అత్తిలి

[illegible]

తరిమల

[illegible]

పెద్దాపురం

[illegible]

సీతామహాలక్ష్మమ్మగారి ప్రకటన

[illegible]



కాంగ్రెసునాయకుల మాటలు, చేతలు

అహ్మద్ అబ్బాస్ వ్యాఖ్య

[illegible]

ఆంధ్రదేశంలో ఆకలిమంటలు

విశాఖ, గోదావరి జిల్లాలలో తిండికొరత

ప్రభుత్వ పంపకవిధానంలో లోట్లు

విశాఖపట్నం, ఏప్రియల్ 13

విశాఖతాలూకాలో పరిస్థితులు నానాటికి [illegible]మిస్తున్నాయి. ప్రజలకు కావల్సిన ఏలక్షలు [illegible] అందడంలేదు. ప్రజాద్రోహులు, [illegible] [illegible]. ప్రజల పక్షాన [illegible] ప్రజాసేవకులు జైళ్ళ[illegible]. ప్రజలు పోరెత్తితే దొంగ[illegible] ప్రజారక్షణచట్టంవుంది, [illegible]

అధికార్లకు పంపిణీ విధానంలో ఒకప్లాను లేక ప్రజాసామాన్యానికి బ్రతుకే బరువైంది. తిండిలేక కొంతమంది తమ స్వగ్రామాలు విడచి అనకాపల్లి తాలూకాకు వలస పోతున్నారు.

[illegible]

యువజనసంఘ కార్యదర్శి బిచ్చు సుబ్బారావుగారు వ్రాస్తున్నారు.

రేషన్ డిపోలలో బియ్యం లేవు

రాజమండ్రి, ఏప్రియల్ 15

రాజమండ్రి తాలూకా పొట్టిలంక, దామిరెడ్డిపల్లి, వీరవరం, మళ్ళ, కడియం మొదలైన గ్రామాలలోని రేషన్ డిపోలలో తినడానికి గింజ దొరకుటలేదు. మెరక ప్రాంతాలవటంవల్ల ఏ రైతు యింటిదగ్గరనైనా కొనుక్కోడానికి కూడ వీలులేనిపరిస్థితి ఏర్పడింది. పొట్టిలంకలో 6 రోజులమంది బియ్యం దొరకుటలేదు. వీరవరం గ్రామంలో బియ్యంలేక [illegible]

రాజమండ్రి ప్రాంతంలో చాలీచాలని రేషన్లు

[illegible]

తూ. గో. జిల్లా ట్రేడ్ యూనియన్ సమావేశం

రాజమండ్రి, ఏప్రియల్ 8

తూర్పు గోదావరిజిల్లా ట్రేడ్ యూనియన్ కౌన్సిలు ప్రతినిధుల సమావేశం పందలపాకలో ఏప్రియల్ 6 న వి. వి. నరసింహంగారి అధ్యక్షతను జరిగింది.

అక్రమంగా కార్మిక, కర్షక ప్రజా నాయకులను ప్రభుత్వం అరెస్టుచేసి కనీస పౌరసత్వ హక్కులకు కూడా అవకాశంలేకుండా ప్రజా ఉద్యమాలపై దాడిచేసింది. ప్రభుత్వం యీ అక్రమ దారుణ చట్టాన్ని రద్దుచేసి, వెంటనే అరెస్టయినవారిసందరినీ విడుదల చెయ్యాలని కోరుతూ తీర్మానించడమైనది.

ప్రభుత్వం వెంటనే యీ అరెస్టయినవారందరినీ విడుదల చేయనిచో, మద్రాసు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు తీర్మానించిన రాష్ట్ర సార్వజనిక సమ్మె తప్పక జరగవలెనని, జిల్లాలోని అన్ని కార్మిక ప్రజాసంఘాలు అందుకు సిద్ధముగా ఉండవలెనని హెచ్చరించడమైనది.

[illegible]

కూలీలు వేసి పెంచిన సరుకుతోటలు

స్వాధీనం తప్పిస్తూ నోటీసు

[illegible]

సబిన్స్పెక్టరును సస్పెండు చెయ్యాలి

అనపర్తి పుగాకు కార్మికుల తీర్మానం

[illegible]

కృష్ణాజిల్లా యువజన ప్రతినిధుల సమావేశం

[illegible]

ఘంటశాల కొనుగోలు సంఘం దోపిడీవిధానం

కొనేటప్పుడు తక్కువ-అమ్మేటప్పుడు ఎక్కువ చేసి ధరలలో రైతులను మోసగిస్తున్నారు

ఘంటశాలపాలెం, ఏప్రియల్ 16

ఘంటశాలపాలెం రైతుసంఘ అధ్యక్షులు పూరి వెంకటేశ్వర్లుగారిలా వ్రాస్తున్నారు:

ఘంటశాల, ఘంటశాలపాలెం, రుద్రవరం దాలిపర్రు, లోకపల్లి గ్రామాలలో 60 వేలు రూపాయలు వసూలుచేసి, ఉత్పత్తి కొనుగోలు సహకారసంఘం రిజిష్టరీచేశారు. గొట్టిపాటి బ్రహ్మయ్యగారి యింటి కొట్లు అద్దెకు తీసుకొని అందులో సొసైటీనిపెట్టి పని ప్రారంభించారు.

ధాన్యము, అపరాలు, అమ్మకందారులు [illegible]

దురన్యాయాన్ని అరికట్టి రైతుల [illegible] సొమ్మును తిరిగి యిప్పించాలి.

పెదపాడు సంఘంలో అక్రమాలు

పెదపాడు, [illegible]

పెదపాడుసొసైటీ అమలులో [illegible] టికి మమూలు తీ మాసములైనది. [illegible] సంఘంలో అవినీతి [illegible] నున్నది. ఈ సంఘానికి ప్రజావ్య[illegible]

[illegible]

చిలకలూరిపేట కార్మిక నాయకులకు జామీను

19 వ తేదీని కేసు విచారణ

[illegible]

గన్నవరం తాలూకా రైతు మహాసభ

[illegible]

సరిహద్దు రాష్ట్రంలో అల్లర్లు

పెషావరు, ఏప్రియల్ 16

నిన్న జరిగిన అల్లరులలో ఎనిమిదిమంది చనిపోయారనీ, 20 మంది గాయపడ్డారనీ దేరా ఇస్మాయిల్‌ఖాన్ పట్టణంనుండివచ్చిన వార్తలు తెలుపుతున్నాయని యివ్వాళ మధ్యాహ్నం సరిహద్దురాష్ట్ర ప్రభుత్వం తెలియచేస్తోంది.

నిన్న ప్రారంభమయిన కొన్ని మంటలు అల్లాగే యింకా మండుతున్నాయి. చాలా నష్టం కలిగినట్లు తెలుస్తూ ఉంది.

గతరాత్రి ఎవరో కొంతమంది దుండగులు దేరా ఇస్మాయిల్‌ఖాన్ పట్టణందగ్గర ఉన్న ఒక గ్రామాన్ని దోపిడిచేసి తగులబెట్టారు. ముగ్గురు మనుష్యులు చంపబడ్డారని, 64 ఇండ్లు, దుకాణాలు కాలిపోయినాయని తెలుస్తూ ఉంది. గ్రామాలలో ఇంకా మంటలు లేస్తూనే ఉన్నాయి.

సరిహద్దురాష్ట్ర మంత్రులు ఖ్వాజీ అత్తుల్లాఖాన్, మెహర్‌చంద్‌ఖన్నాగార్లు యివ్వాళ దేరా ఇస్మాయిల్‌ఖాన్ వచ్చారు.

పంజాబు విభజనే శరణ్యం

శిరోమణి అకాలీసభా తీర్మానం

అమృతసర్, ఏప్రిల్ 17

నిన్న ఇక్కడ జరిగిన శిరోమణి అకాలీదళసభలో ప్రస్తుతం పంజాబులో జరిగే సాంఘిక కలహం నివారణకు పంజాబు విభజన ఒక్కటే తారకమంత్రం అని అభిప్రాయాన్ని తెలుపుతూ ఒక తీర్మానం చేశారు.

ఈ సమావేశానికి దళ అధ్యక్షుడు గని కర్తార్‌సింగ్ అధ్యక్షత వహించాడు.

మరొక తీర్మానంలో జనసంఖ్యను, చరిత్రాత్మక, మత సంబంధమైన ప్రదేశాలను దృష్టిలో ఉంచుకొని సరిచేయడానికి ఒక బౌండరీ కమీషనను నియమించ వలసిందిగా కోరారు. ఈ విషయములో పంజాబు సిక్కులంతా ఐక్యతగా నిలబడాలని హెచ్చరించారు.

మాప్లాస్థాన్ కావాలట

మలబారు ముస్లింలీగు తీర్మానం

మద్రాసు, ఏప్రిల్ 17

మలబారుజిల్లా ముస్లింలీగు కార్యవర్గం కల్లికోటలో సమావేశమై మాప్లాస్థాన్ ఏర్పరచాలని తీర్మానించింది. మాప్లాస్థాన్ ఏర్పడనిది ఈ రాష్ట్రంలోని ముస్లిములకు రక్షణ ఉండదని అఖిలభారత ముస్లింలీగుకు విజ్ఞప్తి చేశారు.

త్వరలో మాప్లాస్థాన్ మహాసభను ఏర్పరుస్తారట. సయద్ అబ్దుర్‌రహిమాన్‌బాఫాఖి సభకు ఆహ్వానిస్తున్నారు.

తిరువూరులో జరగనున్న ఐక్యకేరళ మహాసభలో పాల్గొనకూడదని కూడ వీరు తీర్మానించారు.

కూలీ కి చాలని మజూరీలు

చేనేత మజూరీ నిర్ణయసంఘ సూచనలు

మద్రాసు, ఏప్రిల్ 16

మద్రాసురాష్ట్ర చేనేత మజూరీల నిర్ణయ సంఘాన్ని, పరిశ్రమల మంత్రి హెచ్. సీతారామరెడ్డిగారు ప్రారంభించారు. రాష్ట్ర టెక్స్‌టైల్ కమీషనరు సూచనలనుసరించి, 10 నెం. లడ్డీకి రు 1–2–8 చొప్పున, అంతకంటె సన్నకవాటికి రూపాయి చొప్పున, సాధ్యమైన సరిక అదనంగాను మజూరీలు ఇవ్వాలని ఈ సంఘం తీర్మానించింది.

పారిశ్రామికులకు నిర్ణయింపబడిన యీ మజూరీలు, కూలీకి వెంటు పారిక మున్నంయ సహాయంకంటె ఎక్కువ గిట్టవు. నేటి నిజ ప్రమాణము మొదలైనవి దృష్టిలో పెట్టుకొని ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘం నెలకు రు 76 లు జీతం నిర్ణయింపవలెనని, దని సరి హెచ్చరించడం పాఠకులకు విదితమే.

ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు బ్రిటన్ అమెరికా ప్రోత్సాహం

కమ్యూనిస్టుపార్టీ పొలిటికల్ బ్యూరో ఖండన

పారిస్, ఏప్రిల్ 17

"వలస ప్రజల స్వాతంత్ర్యోద్యమాలను అణచవలెనని ఫ్రెంచి సామ్రాజ్యవాదులను విదేశీ సామ్రాజ్యవాదవర్గాలు రెచ్చగొడుతున్నారు." అని ఖండిస్తూ ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ పొలిటికల్ బ్యూరో ఈవేళ ఒక ప్రకటనచేసింది.

"ఈవిధంగా విషమపరిస్థితులను కల్పించి, ఫ్రాన్సును బలహీనపరచాలని ఈ విదేశ వర్గాలకుట్ర. బలహీనపడిన ఫ్రాన్సుపై రాజకీయ పెత్తనం సంపాదించాలని వారి పన్నాగం. ఇది నానాటికీ స్పష్టమవుతూంది" అని ఈ ప్రకటన తెలిపింది.

వీట్-నామ్‌పట్ల తీవ్ర విధానాన్ని మార్చుకోవద్దని అమెరికా ప్రభుత్వం ఫ్రాన్సుకు ఇటీవల హితబోధ చేయటమూ, వీట్-నామ్‌పై దాడికి బ్రిటన్ కొన్ని లక్షలపౌన్ల విలువగల ఆయుధాలను సప్లయిచేయడం పాఠకులకు తెలిసిన విషయమే.

ప్రస్తుతం ఎక్కువగా తమ పలుకుబడి కింద ఉన్న ఆస్ట్రియాను యుద్ధ బాధ్యతల నుండి తప్పించడానికి అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తూంది. ఆస్ట్రియాను నాజీ ఆక్రమిత దేశంగానే పరిగణించాలిగాని, నాజీ శత్రు దేశంగా చూడకూడదని అమెరికా మంత్రి మార్షల్ వాదించాడు. ఈ అంశాన్ని వాయిదా వేశారు.

ఆస్ట్రియా రాజకీయంగాగాని, ఆర్థికంగాగాని జర్మనీతో కలిసిపోడానికి ఇకముందు ఎలాంటి చర్య తీసుకోకుండా చేయాలని మొలొటావ్ సూచించాడు.

పడమటి జర్మనీలోని తమ పెత్తనంకింద ఉంచుకోవాలనిచూస్తున్న బ్రిటన్ అమెరికాలు ఆస్ట్రియానుకూడా ఆర్థికంగా దానికి ముడి పెట్టాలనుకుంటున్నారు. కాబట్టి అమెరికా, బ్రిటన్ మంత్రులు మొలొటావ్ సూచన లేనిపోని సమస్యలు లేవదీస్తుంది అంటూ వ్యతిరేకించారు. ఫ్రెంచి మంత్రి బిడాల్‌కూడ ఈ వాదనను బలపరచాడు. అంతటితో ఆ విషయంకూడా వాయిదా పడింది.

మడగాస్కర్ తిరుగుబాటు

వీట్-నామ్ నాయకుని సానుభూతి

రంగూన్, ఏప్రిల్ 17

ఢిల్లీలో జరిగిన ఆసియా మహాసభకు వచ్చిన వీట్-నామ్ ప్రతినిధుల్లో ప్రొఫెసర్ ట్రాన్-వాన్ గియో ఒకరు. రంగూన్‌లో వీరు మడగాస్కర్ ప్రజల తిరుగుబాటు వార్త విని ఇలా అన్నారు:

"మడగాస్కర్ ప్రజలు తిరుగుబాటు ప్రారంభించారనీ, మొరాకోలోకూడ ప్రజా పోరాటం ప్రారంభమవుతూందనీ వచ్చిన వార్తలు నాకెంతో ఉత్సాహం కలిగించాయి. ఫ్రెంచి సామ్రాజ్యవాదంపై పోరాటంలో మా వీట్-నామ్ ప్రజలు ఒంటరిగాలేరని దీనివల్ల స్పష్టమవుతూంది. ఇతర రంగాల్లో కూడా సోదర ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసమే కాక, మా స్వాతంత్ర్యంకోసం కూడా పోరాటం ప్రారంభించారు. ఈ పోరాటం జయప్రదంకాక తప్పదు. ఫ్రెంచి సామ్రాజ్యవాదంలాంటి కుళ్ళు కుదుపుకు పోక తప్పదు," అని అతనన్నాడు.

ఇండోనీషియా రిపబ్లిక్కును అమెరికా గుర్తిస్తుందట

వాషింగ్టన్, ఏప్రిల్ 17

జావా, సుమత్రా, మాదురా దీవుల్లో ఇండోనీషియా రిపబ్లిక్కు ప్రభుత్వ అధికారాన్ని గుర్తించడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించుకొంది. కాని, విదేశ,ఆర్థిక,విషయాల్లో డచ్చి ప్రభుత్వ అధికారాన్నే గుర్తిస్తుందట.

ఆస్ట్రియాపై విదేశాంగ మంత్రుల చర్చ

మాస్కో, ఏప్రియల్ 17

నిన్న విదేశాంగమంత్రుల సమావేశంలో ఆస్ట్రియాతో శాంతి ఒడంబడికపై చర్చ ప్రారంభమయింది. ఆస్ట్రియాసమస్య ఈ సమావేశంలోనే పరిష్కారం కావాలని సోవియటు ప్రతినిధివర్గం అభిలషిస్తూంది అని మొలొటావ్ స్పష్టంగా తెలిపాడు.

ఆస్ట్రియా ఒడంబడికపై 18 మిత్రరాజ్యాలు సంతకాలు పెట్టాలని బ్రిటిష్‌మంత్రి మొట్ట మొదట పట్టుబట్టాడు. కాని నాలుగు అగ్రరాజ్యాలు ఆస్ట్రియా సంతకాలుపెడితే చాలునని సోవియటు, ఫ్రెంచి మంత్రులు వాదించారు. చివరకు దీనికందరూ అంగీకరించారు.

కొన్ని స్వల్ప విషయాలపై కొంత అంగీకారం కుదిరింది. వాటి వివరాలను రాయిటర్ విలేఖరి తెలుపలేదు.

యుగోస్లావియా కోరికలు

ఈవేళటి సమావేశంలో యుగోస్లావియా ప్రతినిధి అభిప్రాయాలను విన్నారు. యుగోస్లావియా ఉపప్రధాని ఎడ్వర్డు కార్డెల్ మాట్లాడుతూ, గత 40 ఏళ్లలో యుగోస్లావియా రెండుసార్లు ఆస్ట్రియా దురాక్రమణకు గురి అయిందికాబట్టి ఆస్ట్రియాఒడంబడికవిషయంలో మిగిలిన దేశాలకన్నా తన దేశం ఎక్కువ శ్రద్ధ తీసుకుంటూందన్నారు. నష్టపరిహారంక్రింద ఆస్ట్రియా 37,500 పౌన్లు ఇచ్చుకోవాలని కోరారు.

సరిహద్దురాష్ట్రమైన కారింతియాలో ఎక్కువగా స్లావిక్ జాతివారు నివసిస్తున్న 75 మైళ్ల ప్రదేశాన్ని కూడా యుగోస్లావియాకు చెందడం న్యాయమన్నారు. యుగోస్లావియాతో తమ ప్రాంతాన్ని కలపాలని ఆందోళన చేస్తున్న కారింతియా ప్రజలపై అమెరికా ఆక్రమణ అధికారులు దారుణహింసాకాండను ప్రయోగిస్తున్నారని బయటపెట్టారు.

ఆస్ట్రియా ప్రతినిధి రేపు మాట్లాడుతారు.

డచ్చి ఇండియా రాయబారుల ఏర్పాటు

హేగ్, ఏప్రిల్ 17

హాలెండు ఇండియాప్రభుత్వాలు పరస్పర రాయబారులను ఏర్పరచుకొనేందుకు నిశ్చయించినట్టు డచ్చి విదేశాంగమంత్రి ఈరోజు ప్రకటించాడు.

ఎ. టి. లాంపింగును ఇండియాకు రాయబారిగా పంపనున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్-లీగు సంప్రతింపులపై

కాంగ్రెస్-లీగు కార్యదర్శుల జాబులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తనకూ లీగు కార్యదర్శికి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను పత్రికల కిస్తూ ఇలా ప్రకటించారు:

"కాంగ్రెస్ ప్రతినిధులను కలుసుకునేందుకు లీగు ప్రతినిధులను పంపవలసిందని కాంగ్రెస్ వర్కింగుకమిటీ ఆహ్వానించింది. అందుకు లీగు మౌనం వహించిందని పండిత నెహ్రూ ప్రకటించాడు. ఆ ప్రకటన ఆశ్చర్యం కలిగించిందని ఒక లీగు వర్కింగుకమిటీ సభ్యుడు చెప్పిన మాటలను పత్రికల్లో చూశాను. లీగుకూడ పరస్పర సమాధానానికి ఆతురత చూపుతున్నదనీ, సంప్రతింపులకు ప్రాతిపదికను కాంగ్రెస్ సూచించవలసిందని కూడ ఆయన కోరాడు.

"లీగు సమాధానానికి ఆతురతచూపుతున్నదని తెలుసుకోవడం మంచిదే. కాని కాంగ్రెస్ ఆహ్వానాన్ని చర్చించేందుకు లీగు వర్కింగుకమిటీ ఎందుకు పూనుకోవడంలేదో అర్థంకాలేదు. ప్రజలకు ఈ సంగతులన్నీ తెలియడంకోసం నాకూ లీగు కార్యదర్శికీ మధ్యజరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను పత్రికల కిస్తున్నాను."

కాంగ్రెస్ కార్యదర్శి జాబు

కాంగ్రెస్ కార్యదర్శి లీగు కార్యదర్శికి మార్చి 9 వ తేదీ రాసిన జాబులో "కాంగ్రెస్ ప్రతినిధులను కలుసుకొనేందుకు లీగు ప్రతినిధులను పంపవలసిందన్న" కాంగ్రెస్ తీర్మానాన్ని పంపారు. ఈ విషయంపై లీగు అభిప్రాయం తెలపమన్నారు.

లీగు కార్యదర్శి జవాబు

లీగు కార్యదర్శి లియాకతాలిఖాన్ మార్చి 13 న కాంగ్రెస్ కార్యదర్శికి వ్రాసిన జాబులో "మీ లేఖను వచ్చే ముస్లింలీగు వర్కింగు కమిటీలో చర్చకు పెడతాను" అన్నాడు.

కాంగ్రెస్ కార్యదర్శి మరొకలేఖ

తిరిగి ఏప్రిల్ 11 వ తేదీ కాంగ్రెసు కార్యదర్శి లియాకతాలిఖాన్‌కిలా వ్రాశారు. "మీ జాబు చూశాను. లీగు వర్కింగుకమిటీ ఎప్పుడు సమావేశమవుతుందో తెలపండి. కాంగ్రెస్ ప్రతినిధులను కలుసుకునేందుకు మీ సంస్థ తన ప్రతినిధులను పంపడానికి ఇష్టపడుతున్నదేమో మేము తెలుసుకోవడం అవసరం. ఈ విషయమై మీ నిర్ణయాన్ని త్వరలో చేస్తే సంతోషిస్తాను."

లీగు కార్యదర్శి 14 ఏప్రిల్ కాంగ్రెస్ కార్యదర్శికిలా వ్రాశారు: "ముస్లింలీగు వర్కింగుకమిటీ సమావేశం ఎప్పుడు జరుగుతుందో తేదీ ఇంకా నిర్ణయించలేదు. ఇప్పుడు వైస్రాయికీ భారత నాయకులకూ మధ్య సంప్రతింపులు సాగుతున్నవి. ఈ సంప్రతింపులలో ఒక నిర్ణీత దశ వచ్చేవరకు లీగు వర్కింగ్‌కమిటీ సమావేశం కాదనుకుంటాను."

లీగుపక్షంగా నిన్న చెప్పినది హసేన్ ఇమాంగారు

నిన్న నెహ్రూ ప్రకటనపై ఆశ్చర్యం ప్రకటిస్తూ "ఒక లీగు వర్కింగుకమిటీ సభ్యుడు" అన్న పేరుతో ప్రకటించినది హసేన్ ఇమాంగారని అ.ప్రె. కార్యాలయం వారు ఈరోజు ప్రకటించారు. ఆ ప్రకటన చుంద్రిగర్ చేసినట్టు అపోహ ఉన్నందున ఇలా తెలియచేయవలసి వచ్చినదన్నారు.

హసేన్ ఇమాం ఇంతవరకు లీగు వర్కింగుకమిటీ సభ్యుడుగా ఉన్నాడు. స్టేట్‌కౌన్సిల్ అధ్యక్షుడుగా నియమింపబడం తర్వాత వర్కింగుకమిటీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చాడు. ఆ రాజీనామాను వర్కింగుకమిటీ ఇంకా చర్చించలేదు.

వైస్రాయి కృపలానీ సమావేశం

వైస్రాయిని కలుసుకొని కాంగ్రెస్ అధ్యక్షుడు కృపలానీ ఈరోజు సాయంత్రం సంభాషించాడు.

రేపు సిక్కుప్రతినిధులు బలదేవసింగు, తారాసింగు, కర్తార్‌సింగుగారలు కలిసి వైస్రాయితో సంప్రతిస్తారు.

బొంబాయి కార్మిక నాయకుని అరెస్టు

బొంబాయి, ఏప్రిల్ 17

బొంబాయిలో బి. యి. యస్. టి. వర్కర్ల యూనియన్ కార్యదర్శి జి. జి. మోహతాను పోలీసులు నిషేధించిన మీటింగులో ఉపన్యసించాడని అరెస్టుచేశారు.

'కోహినూర్' వజ్రం ఇచ్చివేస్తారా?

ఇండియామంత్రి ఆలోచిస్తున్నాట్ట

లండన్, ఏప్రియల్ 17

భారతదేశానికి సంబంధించిన చారిత్రక పత్రాలను, వస్తువులను తిరిగి ఇండియాకు అప్పగించే విషయమై ఇండియామంత్రి ఆలోచిస్తున్నట్టు అభిజ్ఞులనుకుంటున్నారు.

భారతప్రభుత్వం 10,000 కళావస్తువులను, పుస్తకాలను, వ్రాతప్రతులను, పాత రికార్డులను తమకు తిరిగి ఇవ్వవలసిందని బ్రిటిష్ ప్రభుత్వానికి గతవారం తెలియపరచింది. రాజకిరీటంలో ఉన్న కోహినూర్ వజ్రాన్ని కూడ తిరిగి ఇవ్వమని భారతప్రభుత్వం కోరిందట.

విక్టోరియా ఆల్బర్టు ప్రదర్శనశాలల క్యూరేటరును అడగ్గా భారతదేశానికి సంబంధించినవేవీ తన మ్యూజియంలో లేవన్నారు. ఉన్నవేవో భారత కార్యాలయంలోనే ఉన్నాయట.

కోహినూరు వజ్రాన్ని ఈస్టిండియా కంపెనీ ఇండియాను కొల్లగొడుతున్న రోజుల్లో విక్టోరియా రాణికి బహూమతిగా ఇచ్చారు కాబట్టి ఇది రాజకుటుంబానికి చెందిందికాని బ్రిటిష్ ప్రభుత్వానికి చెందిందికాదని అప్పుడే వీరు ఎగవేయ్యడానికి సాకులు వెతుకుతున్నారు.

ఆ వజ్ర మిప్పుడెక్కడో దాచారట.

మైనారిటీకమిటీ చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఈరోజు రాజ్యాంగసభ నియమించిన మైనారిటీల కమిటీ సమావేశమైంది. ప్రధాన హక్కులకమిటీ నివేదికను వివరంగా చర్చించారు. ఈ చర్చ ముగిసింతర్వాత మైనారిటీల రక్షణలగూర్చి ఒక నివేదికను తయారు చేస్తారు.

ప్రధాన హక్కులకమిటీ నిర్బంధ సైనిక సమీకరణ అక్కరలేదని సూచించింది. ఇందుపై చాలమంది కమిటీసభ్యులు అసమ్మతిని వ్రాతపూర్వకంగా తెలియచేశారు.

యూనియన్ అధికారాల కమిటీ

చర్చలు ఈరోజు ముగిశాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

రాజ్యాంగ నిర్మాణసభ నియమించిన యూనియన్ అధికారాల కమిటీ చర్చలు ముగిశాయి. ఏకగ్రీవంగా ఒక నివేదికను బాబురాజేంద్రప్రసాద్‌గారికి పంపారు.

నిన్న నియమించిన ఉపసంఘాల నివేదికలు వచ్చింతర్వాత వానిని చర్చించి ఈ కమిటీ నివేదికను ఏకగ్రీవంగా సభ్యులందరూ ఆమోదించారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE